క్లుప్తంగా

నోట్‌బుక్‌లు పంపిణీ

ఖానాపూర్: మండలంలోని కొత్తపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. గ్రామానికే చెందిన ఆర్మీ ఉద్యోగి మోడిగెం అశోక్ సహకారంతో రూ.ఐదు వేల విలువైన నోట్‌బుక్‌లు అందించినట్లు హెచ్ మురళి తెలిపారు. రాజన్న, సాయిరాజ్, చిలకమ్మ, ఉపాధ్యాయురాలు కళావతి ఉన్నారు.

మండల కార్యవర్గం ఎన్నిక

సారంగపూర్: మండలంలో మహాపోచమ్మ ఆలయం వద్ద నాయీబ్రాహ్మణ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ మండలాధ్యక్షుడిగా సతీష్, అధ్యక్షుడిగా సురేందర్, ఉపాధ్యక్షుడిగా గంగారాం, కోశాధికారిగా సాయిబాబా, కార్యదర్శిగా కిషన్‌ను ఎన్నుకున్నారు.

'మోదీ హయాంలోనే సుపరిపాలన'

ఖానాపూర్: ప్రధాని నరేంద్రమోదీ హయాంలోనే దేశవ్యాప్తంగా సుపరిపాలన అందుతోందని పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. బుధవారం పట్టణంలోని 239వ బూత్‌లో ఇంటింటికీ జానుబాయి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో విస్తారక్ నరేందర్, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, ఓబీసీ మండలాధ్యక్షుడు పవన్, గోపాల్‌రెడ్డి, శేఖర్, సాయి తదితరులు ఉన్నారు.

రైతులు సంఘంగా ఏర్పడాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

కుబీర్: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం రైతు ఉత్పత్తుల సంస్థ(ఎఫ్‌పీవో)పై అవగాహన కల్పించారు. రైతులంతా సంఘంగా ఏర్పడి ఎరువులు, విత్తనాలు తీసుకొచ్చి సంఘం ఆధ్వర్యంలో విక్రయించి లాభాలు పొందాలని సూచించారు. ఒక్కో రైతు సభ్యత్వ రుసుం రూ.2250 చెల్లించి.. మొదట 300 మంది సభ్యులు సంఘంలో చేరాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో రమేశ్, సంస్థ ప్రతినిధి భవాని, ఎంపీటీసీ దేవిదాస్ తదితరులు ఉన్నారు.

మొక్కలు అందజేత

దస్తురాబాద్: మండలకేంద్రంలోని రైతువేదికలో పలువురు రైతులకు ప్రీయూనిక్ సంస్థ మండల అధికారి నవీన్ ఆయిల్‌పాం మొక్కలు అందించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 20 ఎకరాలకు సరిపడ వెయ్యి మొక్కలను సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నర్సరీ నుంచి తీసుకొచ్చామన్నారు. రమేశ్, వినయ్, లక్ష్మీరాజం, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో ఉపసర్పంచ్



ట్రాక్టర్‌లో చెత్తను తరలిస్తున్న మాణిక్యారావ్

దస్తురాబాద్: మండలంలోని గొడిసీర్యాలలో పారిశుధ్య పనులు నిర్వహించగా ఉపసర్పంచ్ మాణిక్యారావ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండటంతో ఉపసర్పంచే రంగంలోకి దిగి వార్డుల్లో పారిశుధ్య పనులు నిర్వహించి చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించారు.

మొక్కలు నాటిన స్వాధ్యాయ కార్యకర్తలు

నర్సాపూర్(జి): మండలకేంద్రంతో పాటు కుస్లీ, తురాటి, టెంబుర్ని, నసీరాబాద్, రాంపూర్ గ్రామాల్లో బుధవారం స్వాధ్యాయ కార్యకర్తలు మొక్కలు నాటారు. స్వాధ్యాయ నిర్మాణకర్త పాండు రంగ్ శాస్త్రి అథవాలే కుమార్తె జయశ్రీ (దీదీజీ) పుట్టినరోజు పురస్కరించుకుని స్థానిక రామాలయంలో రావి, వేప, మర్రి మొక్కలు నాటారు. స్వాధ్యాయ కార్యకర్తలు తమ ఇళ్లలో పూలు, పండ్ల మొక్కలు నాటి శ్లోకాలు పఠిస్తూ సంరక్షిస్తారు.

కమ్మర్‌పల్లిలో ఉచితంగా పసుపు మొక్కలు



పసుపు మొక్కలను అందిస్తున్న సిబ్బంది

కడెం: నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు విత్తనోత్పత్తి చేసిన పసుపు మొక్కలను రైతులకు ఉచితంగా అందిస్తున్నారు. బుధవారం మండలంలోని ధర్మాజీపేట్, బెల్లాల్, లింగాపూర్ గ్రామాల రైతులు కమ్మర్‌పల్లి వెళ్లి పసుపు మొక్కలను తెచ్చుకున్నారు. ప్రతి రైతుకు ఐదు వేల మేలురకం వంగడాల పసుపు మొక్కలను అందజేస్తున్నారని.. రైతులు వెళ్లి తెచ్చుకోవాలని ఖానాపూర్ క్లస్టర్ ఉద్యాన అధికారి సాదుల మౌనిక అన్నారు.

సర్కారు బడులకు కొత్త కళ

- 'మనఊరు–మనబడి'తో సమకూరిన వసతులు
- అధునాతన మరుగుదొడ్లు, నల్లాలు
- విద్యార్థులకు తీరిన ఇబ్బందులు



స్మార్ట్‌టీవీపై బోధిస్తున్న ఉపాధ్యాయుడు అరవింద్




వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం

లక్ష్మణచాంద: సర్కారు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మనఊరు– మనబడి పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద లక్ష్మణచాంద మండలంలో ఏడు పాఠశాలలు ఎంపికవగా.. అవసరమైన చోట భవనాలు, అధునాతన మరుగుదొడ్లు, తాగునీటి నల్లాలు, డైనింగ్‌హాల్, డిజిటల్ బోర్డులు తదితర సౌకర్యాలను కల్పించారు. దీంతో తమకు ఇబ్బందులు దూరమయ్యాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రెండు ఉన్నత, ఐదు ప్రాథమిక పాఠశాలలు ఎంపిక..

లక్ష్మణచాంద మండలంలో ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, 23 ప్రాథమిక పాఠశాలలున్నాయి. లక్ష్మణచాంద, వడ్యాల్ ఉన్నత పాఠశాలలతోపాటు మరో ఐదు ప్రాథమిక పాఠశాలలు మనఊరు–మనబడి కింద ఎంపికయ్యాయి. లక్ష్మణచాంద ఉన్నత పాఠశాలకు రూ.89 లక్షలు, వడ్యాల్ ఉన్నత పాఠశాలకు రూ.45 లక్షలు, పొట్టపెల్లి(కే) ప్రాథమిక పాఠశాలకు రూ.13 లక్షలు, కనకాపూర్ ప్రాథమిక పాఠశాలకు రూ.27 లక్షలు, చామన్‌పెల్లి ప్రాథమిక పాఠశాలకు రూ.28 లక్షలు, ధర్మారం ప్రాథమిక పాఠశాలకు రూ.50 లక్షలు, బాబాపూర్ ప్రాథమిక పాఠశాలకు రూ.42 లక్షలు మంజూరయ్యాయి.



పాఠశాలలో తాగునీటి నల్లాలు

గతంలో ఇబ్బందులు..

గతంలో ఈ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, మూత్రశాలలు, తాగునీటి వసతి, ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యం, మధ్యాహ్న భోజనం సమయంలో డైనింగ్‌హాల్ లేకపోవడం వంటి సమస్యలుండేవి. మన ఊరు–మన బడి పథకంతో సదరు ఇబ్బందులు దూరమయ్యాయని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలు..

- విద్యార్థులకు సరిపడ తరగతి గదులు.
- డ్యుయోల్ డెస్కులు గల బెంచీలు.
- ఉన్నత పాఠశాలలో ఆరేసి మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రాథమిక పాఠశాలలో మూడేసి మరుగుదొడ్లు, మూత్రశాలలు
- తాగునీటి వసతితోపాటు కిటికీలు, తలుపుల ఏర్పాటు
- మరో వారంలో అందుబాటులోకి రానున్న డైనింగ్‌హాల్
- విద్యుత్ సౌకర్యం, ప్రతి గదిలో ఫ్యాన్లు అందుబాటులోకి వచ్చాయి.
- రెండు ఉన్నత పాఠశాలల్లో రూ.మూడున్నర లక్షల విలువైన స్మార్ట్‌టీవీ ఏర్పాటు

రెండు ఉన్నత పాఠశాలల్లో స్మార్ట్‌టీవీలు..

లక్ష్మణచాంద ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థుల వరకు ఉండగా.. వడ్యాల్ ఉన్నత పాఠశాలలో 263 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక్కో పాఠశాలలో రూ.మూడున్నర లక్షల విలువైన స్మార్ట్ టీవీ ఐఎఫ్‌పీ (ఇంటెరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) ఏర్పాటు చేశారు. ఈ టీవీపై బోధిస్తున్న పాఠాలు సులువుగా అర్థం అవుతున్నాయని పలువురు విద్యార్థులు పేర్కొంటున్నారు.

ఇబ్బందులు తొలగిపోయాయి



తమ పాఠశాలలో మూత్రశాలలు, తాగునీరు వంటి సౌకర్యాల్లేక ఇబ్బంది పడేవాళ్లం. ప్రస్తుతం వసతులు కల్పించడంతో మాకున్న ఇబ్బందులు తొలగిపోయాయి.

– అమూల్య, విద్యార్థి, వడ్యాల్

పాఠాలు అర్థమవుతున్నాయి



తమ పాఠశాలకు అధునాతన సాంకేతికత కల్గిన రూ.మూడున్నర లక్షల విలువైన ఐఎఫ్‌పీ (ఇంటెరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) స్మార్ట్‌టీవీని తీసుకొచ్చారు. దీనిపై బోధించే అన్ని పాఠాలు సులువుగా అర్థం అవుతున్నాయి. – ప్రణయ్, విద్యార్థి, వడ్యాల్

కార్పొరేట్‌కు దీటుగా సకల సౌకర్యాలు



మనఊరు–మనబడిలో భాగంగా వడ్యాల్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా రూ.45 లక్షలతో సౌకర్యాలు కల్పించారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఆధునికతకు తగ్గట్టు స్మార్ట్‌టీ వీ, తాగునీటి నల్లాలు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.

– అశోక్‌వర్మ, ప్రధానోపాధ్యాయుడు, వడ్యాల్

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	100
వంకాయ	70
బెండకాయ	70
పచ్చిమిర్చి	120
కాకరకాయ	100
బీరకాయ	110
క్యారెట్	120
గోరుచిక్కుడు	50
కొత్తిమీర	120
అల్లం	200
ఎల్లిగడ్డ	140
ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	40

– నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : రంగబలి
నారాయణ : సామజవరగమన

భూగర్భ జలాలను పెంపొందించాలి

- డీఆర్డీవో విజయలక్ష్మి



భైంసాలో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

భైంసారూరల్: భూగర్భజలాలను పెంపొందించేందుకు కృషి చేయాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం భైంసా మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐకేపీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భూగర్భజలాలను పెంచేందుకు రూఫ్‌టాప్ ఇంకుడు గుంతలను నిర్మించేలా చూడాలన్నారు. ఈ విషయమై గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సభ్యులు తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించేలా చూడాలని సూచించారు. హరితహారంలో మొక్కలు నాటించి సంరక్షించేలా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఏపీడీ గోవింద్‌రావు, డీపీఎంలు వెంకటసాయిప్రసాద్, రాజేశ్వర్, ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు ఉన్నారు.

ఇంకుడుగుంతలు నిర్మించాలి..

కుంటాల: గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. హరితహారంలో భాగంగా గ్రామాల్లో ఒక్కొక్కరికి ఆరు మొక్కలు పంపిణీ చేసి నాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో గట్టుపల్లి నవీన్, టీఏలు శశిధర్, జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఖానాపూర్: దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



బాసరలో దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు



కడెంలో దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్: ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఖానాపూర్‌లో జగన్నాథ్ చౌరస్తాలో అజ్మీరా శ్యాంనాయక్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ రేవంత్ రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. రాజగంగన్న, వెంకాగౌడ్, రాజేందర్ రవితేజ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్యయాదవ్, జెడ్పీటీసీ శారద, సర్పంచ్‌లు రాజమణి, సురేశ్‌నాయక్ పాల్గొన్నారు.

పెంబి: మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. వైస్ ఎంపీపీ గంగారెడ్డి, విలాస్, శంకర్, రమేశ్, శంకర్, టీకాజీ, రాజేందర్, ఇస్మాయిల్ ఉన్నారు.

భైంసా: బాసరలో సర్పంచ్ లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కోర్వశ్యామ్, రామారావ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనంచేశారు.

కడెం: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్, సర్పంచ్ వేణుగోపాల్, లక్ష్మణ్, వెంకటేశం, హసీబ్ ఉన్నారు.

కుంటాల: రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకి అని డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్ ఆరోపించారు. మండలంలోని కల్లూరులో వారు మాట్లాడారు. రమణగౌడ్, నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల తయారీపై అవగాహన

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్‌లో బుధవారం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీవన ఎరువుల తయారీ విధానం, వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. 50 కిలోల కుళ్లిన పశువుల ఎరువులో మూడు కేజీల ట్రైకోడర్మవిరిడి కలిపితే ఎనిమిది రోజుల తర్వాత 50కిలోల టీవీడీ తయారవుతుందని వారు పేర్కొన్నారు. ఏఈవో గణేశ్, ఫౌండేషన్ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, కోఆర్డినేటర్ సుధాకర్, కార్యదర్శి సారిక, శంకర్, బాలాజీ పాల్గొన్నారు.

నామినీ వివరాలు సేకరణ

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో కుమ్మరి రాజారాం అనే రైతు అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఏఈవో పవిత్ర బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి నామినీ వివరాలు సేకరించారు.

ధర్నా విజయవంతం చేయాలి

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో గురువారం నిర్వహించే రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమానికి తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొరిపెల్లి క్రిష్టారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

వెండి బహూకరణ

కుంటాల: మండల కేంద్రానికి చెందిన బండారి గజేందర్ కూతురు అన్విక పుట్టినరోజు సందర్భంగా కుంటాల గజ్జలమ్మ దేవికి 6.5 గ్రాముల వెండిని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతను సన్మానించారు. అర్చకుడు నగేశ్, జుట్టు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్‌ను పొందాలని బాదనకుర్తి సబ్‌సెంటర్ సీహెచ్‌వో మనీషా అన్నారు. బుధవారం మండలంలోని మేడంపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ రాజునాయక్, ఏఎన్‌ఎంలు యోచన, రజిత, ఆశావర్కర్ పద్మ ఉన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా నేతలు

నిర్మల్‌ఖిల్లా: హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డితోపాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకె అరుణ, రాష్ట్ర సహ ఇంచార్జి అరవింద్ మీనన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావును జిల్లాకు చెందిన ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, రాగుల కిరణ్‌కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు. జిల్లాలో బీజేపీని బలోపేతం చేయాలని కిషన్‌రెడ్డి సూచించినట్లు జిల్లా నాయకులు పేర్కొన్నారు.

బాలకార్మికులను పనిలో పెట్టుకోవద్దు

నిర్మల్‌ఖిల్లా: బాలకార్మికులను పనుల్లో పెట్టుకుంటే యజమానులపై కేసులు నమోదు చేస్తామని రెస్క్యూటీం ఎస్సై రమణారెడ్డి, సహాయ కార్మికశాఖ అధికారి సాయిబాబా అన్నారు. బుధవారం ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జిల్లా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో పలు కాలనీల్లో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక శాంతినగర్ చౌరస్తా మిల్క్ సెంటర్, బేకరీల్లో పని చేస్తున్న ఆదిలాబాద్, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన ఇద్దరు బాలకార్మికులకు విముక్తి కల్పించారు. ఈ బాలలతో ఐస్‌క్రీం, బేకరి పనులు చేయిస్తుండగా స్థానికులు గమనించి అధికారులకు సమాచారమిచ్చారు. రెస్క్యూ బృందం వచ్చి బేకరీ యజమాని అయుబ్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకొని రూ.రెండు వేల జరిమానా విధించారు. అనంతరం జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు బాలలకు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని వారి తల్లిదండ్రుల వద్దకు పంపే ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ జిల్లా అధికారి దేవి మురళి, పోలీస్ సిబ్బంది చిన్నయ్య, వజ్రమ్మ, నరేశ్, బాలల సంరక్షణశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

స్టేడియమిలా.. ఆడేదెలా?



మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీస్టేడియం బురదమయంగా మారిపోయింది. బుధవారం క్రీడాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం ఎంపిక పోటీలు నిర్వహించాల్సి ఉండగా సమీపంలోని డిగ్రీ కళాశాల మైదానంలో లాంగ్‌జంప్, రన్నింగ్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. బురద కారణంగా రావడం లేదని .. అధికారులు సమస్య పరిష్కరించాలని వాకర్లు కోరుతున్నారు. –సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ కుట్రలు



ఖానాపూర్‌లో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



భైంసాలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు దయానంద్ మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. చిన్నం సత్యం, కిశోర్‌నాయక్, షబ్బీర్‌పాషా, నిమ్మల రమేశ్, గంగాధర్, సలీంఖాన్, జహీర్, సందీప్, రవి, రాజన్న తదితరులు ఉన్నారు.

పెంబి: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వప్నీల్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, భీంరావు, స్వామి, ఉన్నారు.

భైంసాటౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల ఉచిత విద్యుత్ అని చెప్పి 12 గంటలు కూడా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు సిందే ఆనంద్‌రావు విమర్శించారు. బుధవారం భైంసాలోని సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిపై బురదజల్లేందుకు బీఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. భూమన్న, సాయినాథ్ , హైమత్ ఉన్నారు.

సారంగపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని కాంగ్రెస్ నాయకుడు, జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని స్వర్ణ గ్రామంలో సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సేవాదల్ సీనియర్ నాయకుడు ఎంబడి రాజేశ్వర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, నర్సయ్య, అబ్దుల్ హాదీ, సలీం, భీంరావు, తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులపై ఫిర్యాదు



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్లు

ఖానాపూర్: పట్టణంలోని రోడ్డు విస్తరణ (వైడింగ్) పనుల్లో జాప్యంతో రెండేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పలువురు కౌన్సిలర్లు బుధవారం కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆకస్మిక పర్యటనలో భాగంగా ఖానాపూర్‌కు వచ్చిన కలెక్టర్‌ను స్థానిక ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం వద్ద కలిశారు.అంతకముందు కలెక్టర్ స్థానిక అధికారులతో పట్టణంలోని వైకుంఠధామంతోపాటు డంపింగ్ యార్డు, ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల, మస్కాపూర్‌లోని మధురనగర్ కాలనీని సందర్శించారు. స్థానిక గోదావరి వద్ద వైకుంఠధామ నిర్వహణపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికులు కోల వసంత్, చంద్రశేఖర్ తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం, కౌన్సిలర్లు కిషోర్‌నాయక్, షబ్బీర్ పాషా, దయానంద్, సలీంఖాన్, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె



ముధోల్‌లో అర్ధనగ్న ప్రదర్శనలో కార్మికులు

ముధోల్: తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని పంచాయతీ కార్మికులు అన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం ముధోల్‌లో పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. తాము సమ్మెలో ఉంటే ప్రైవేటు వ్యక్తులతో పంచాయతీ పనులను చేయిస్తున్నారని.. పనుల్లోకి రావొద్దని ప్రైవేటు వ్యక్తులకు విన్నవించారు. వారి సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు పలికారు.

భైంసా: తమ డిమాండ్ల సాధన కోసం బాసరలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. కార్మికులకు వాగ్దేవి లేబర్ సొసైటీ సిబ్బంది సంఘీభావం ప్రకటించారు.

ఖానాపూర్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు బుధవారం ఏడో రోజు నిరవధిక రిలే నిరాహార దీక్షలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఫోన్లు చేసి విధుల్లో చేరాలని బెదిరింపులకు దిగుతున్నారని కార్మికులు వాపోయారు. చంద్రశేఖర్, నాగరాజు, స్వామి, పోశెట్టి, తదితరులు ఉన్నారు.

రక్తదానం

సోన్: లోకేశ్వరం మండలానికి చెందిన బుచ్చవ్వ నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తనకు అత్యవసరంగా బిపాజిటివ్ రక్తం అవసరం కాగా సోన్ మండల కేంద్రానికి చెందిన కత్రాజ్ హరీశ్.. ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి మానవత్వం చాటారు.